JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 321 10 శుక్రవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# సుడా చైర్మన్‌గా...ఏ... నరేందర్ రెడ్డి

**జనసైన్యం సిటి**

కరీంనగర్ లోని సుడా చైర్మన్ పదవి జూలై 7వ తారీకుతో ముగియడంతో కాంగ్రెస్ నాయకులు ఆశలు పెరిగాయి. సుడా నరేందర్ రెడ్డి చైర్మన్ పదవి కాలం ఏడో తారీఖు తో ముగిసిపోవడంతో కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ అధిష్టానం వద్ద జోరుగా సుధా చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేరును అధిష్టానం పరిశీలిస్తున్నప్పటికీ అనేకమంది చైర్మన్ రేసులో నేనున్నానంటూ ప్రచారం చేసుకుంటున్నారు అయితే సుడా చైర్మన్ గా ఉన్న నరేందర్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం వద్ద తిరిగి మళ్లీ సుడా చైర్మన్ పదవి దక్కించుకునేందుకు గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది సుధా చైర్మన్ పదవి ముగిసిపోవడంతో వెంటనే హైదరాబాదులో జోరుగా తిరిగి చూడ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది అయితే ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత నరేందర్ రెడ్డి గతంలోనే కాంగ్రెస్ పెద్దల ఆశీస్సులు తీసుకొని సుడా చైర్మన్ పదవి కోసం దరఖాస్తు సైతం చేసినారు సుడా చైర్మన్ గా దరఖాస్తు చేసిన వారిలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తప్ప ఇంకా ఎవరు లేరని ప్రచారం సాగుతుంది అయితే కాంగ్రెస్ అధిష్టానం సుడా చైర్మన్ గా ఏ నరేందర్ రెడ్డిని నియమిస్తారనేది ప్రశ్నగా మారింది. కాంగ్రెస్ శాసనసభ్యులు చాలా మంది కాంగ్రెస్ అధిష్టానం కు కాల్ ఫర్ శ్రీ విద్యా సంస్థలు అధినేత నరేందర్ రెడ్డికి ఇవ్వాలని సూచించినట్లు సమాచారం అయితే కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు ఆల్ఫుల్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఉంటానని ప్రచారం చేస్తూ తిరిగినప్పటికీ అప్పుడు కాంగ్రెస్ నేత ఇప్పటి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే బారిలో నిరువడంతో పోటీ నుంచి తప్పుకున్నాడు తిరిగి ఎంపీ కి సైతం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పొన్నం ప్రభాకర్ ఎంపీకి సైతం పోటీ చేయడంతో పొన్నం ప్రభాకర్ కోసం పోటీ నుంచి తప్పుకొని పొన్న ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేశాడు. అంతేకాకుండా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయినాడు అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి కరీంనగర్ జిల్లాలో పార్టీకి అండదండగా ఉంటూ కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇస్తూ ఎంతోమందికి విద్యాపరంగా ఆర్థికపరంగా చేయూతనిస్తున్న నరేందర్ రెడ్డి కి ఈసారి కాంగ్రెస్ అధిష్టానం సుడా చైర్మన్ పదవి ఇవ్వన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది అయితే సుధా చైర్మన్ పదవీకాలం ముగిసిన ఇంకా ఎవరికి అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో సుడా చైర్మన్ కుర్చీ ఖాళీగా ఉంది . త్వరలో సుడా చైర్మన్ పదవిని భర్తీ చేస్తారని సుధా చైర్మన్ పదవి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కి వస్తుందని





నరేందర్ రెడ్డి ధీమాగా ఉన్నారు అయితే రెండు సంవత్సరాల కాలం పాటు సుడా చైర్మన్ పదవిలో ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నరేందర్ రెడ్డి కి తిరిగి సుధా చైర్మన్ పదవిని రెన్యువల్ చేస్తారని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధీమాగా ఉన్నారు ఏదేమైనాప్పటికీ కాంగ్రెస్ నాయకులలో సుడా చైర్మన్ పదవి ఖాళీ కావడంతో అనేకమంది ఆశలు పెట్టుకున్నారు. అలాగే తెర పైకి వెలిచాల రాజేందర్ రావు

వెలిచాల జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు అడ్డగా ఉంటూ పని చేస్తున్నారు అంతేకాకుండా అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రాణదైన శైలిలో కార్యకర్తల గెలుపు కోసం కృషి చేస్తూ పార్టీలో పనిచేస్తున్నారు చివరి నిమిషంలో సుడా చైర్మన్ పదవి తనకి కావాలంటూ వెలిచాల రాజేందర్ రావు అధిష్టానాన్ని కోరినట్లు సమాచారం

చూడ చైర్మన్ పదవి కోసం ఆ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడవలసిందే..

## నిరుద్యోగ పోలీసు అభ్యర్థులకు న్యాయం చేయాలి




జనసైన్యం సిటి

స్థానిక కరీంనగర్ జిల్లాలో గీతాభవన్ చౌరస్తాలో సామాజిక కార్యకర్త కోట శ్యామ్ కుమార్ ఆద్వర్యంలో పోలీసు జాబ్ నోటిఫికేషన్ లో జరుగుతున్న అన్యాయాలపై నిరుద్యోగ నిరసన కార్యక్రమం జరిగింది. అందులో నిరుద్యోగ పోలీసు యువత మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇటివల విడుదల కానున్న నోటిఫికేషన్ పూర్తి స్థాయిలో 20,000 ఉద్యోగాలు భర్తీ చేయాలని మరియు అభ్యర్థుల వయో పరిమితిని పెంచాలని మరియు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బెల్లపు కరుణాకర్ మరియు అన్నమల్ల సురేష్ అభ్యర్థులు శ్రీకాంత్, బాలు , సాయి , మహిళ అభ్యర్థులు పాల్గొన్నారు.




## ఆ లేఖ అంజన్నను జర్నలిస్టుగా మార్చింది

వార్త 3వ పేజీల్లో





సుమన్ పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు



సంతోష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కృష్ణ యాదవ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

## శాతవాహన యూనివర్శిటీ డిగ్రీ ఫలితాల్లో కరీంనగర్ వాగ్దేవి విద్యార్థినికి 10/10 జిపిఏ

**జనసైన్యం సిటి**
శాతవాహన యూనివర్శిటీ ప్రకటించిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాల్లో కరీంనగర్ పట్టణంలోని స్థానిక " వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ " కళాశాల విద్యార్థిని కట్కూరి మనోజ్ఞ అత్యుత్తమశీగా 10 జిపిఏ సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గోవిందవరం కృష్ణ కట్కూరి మనోజ్ఞ నీ అభినందించారు. కళాశాల ఛైర్మన్ గోవిందవరం కృష్ణ మాట్లాడుతూ డిగ్రీ లో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, ఇది కళాశాలకు ఎంతో గర్వకారణం అని తెలిపారు. కళాశాలలో అత్యంత అనుభజ్ఞులైన అధ్యాపకులు, అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించడం ద్వారానే ఇది సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఏ మునిందర్ గౌడ్ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఆ తర్వాత మాట్లాడుతూ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండడం వల్ల , అత్యున్నతస్థాయి విద్య అందిస్తున్నామని తెలిపారు., ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



## యువజన సంఘం బలోపేతంకై యువత నడుం బిగించాలి.




**జనసైన్యం సిటి**

అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కరీంనగర్ నగర 14 వ మహాసభ నగర అధ్యక్షులు చెంచల మురళి అధ్యక్షతన బద్దశీ ఎల్లారెడ్డి భవన్లో జరిగింది.మహాసభల సందర్భంగా ఏర్పాటుచేసిన ఏఐవైఎఫ్ పతాకాన్ని రాష్ట్ర సహాయ కార్యదర్శి బావశీడ్ల పల్లి యుగంధర్ ఎగరవేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాడేందుకు, హక్కులను సాధించుకునేందుకు యువతి, యువకులను ఐక్యపరిచి 1953 మే 3వ తేదీన ఆవిర్భవించబడిందని నాటి నుండి నేటి వరకు యువజన హక్కుల సాధనేద్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. 18 సంవత్సరాల నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రలు చేసి ఓటు హక్కు కల్పించిన ఘనత ఒక ఏఐవైఎఫ్ కి దక్కింది అన్నారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని ఈ దేశంలో కోట్లాదిమంది యువత విద్య, ఉపాధి అవకాశాలు లేక ఉన్నత చదువులు చదివి అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని గత 12 సంవత్సరాల క్రితం చెప్పిందని కానీ నేటికీ 12సంవత్సరాలు అయినా కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామన్నారని జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రతి ఏటా ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ కూడా పూర్తిగా మాట తప్పిందని పేర్కొన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేయాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్ల పెల్లి యుగంధర్ మాట్లాడుతూ యువతకు ఎన్నికల సమయంలో యువతకు హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని నిరుద్యోగానికి అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈనెల 13వ తేదీన ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని నగరం నుండి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని నగర కార్యకర్తలకు యుగంధర్ పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బీర్ల పద్మ, ఏఐవైఎఫ్ నాయకులు కసిబోజుల సంతోషి చారి, కాల్వ శ్రీనివాస్ యాదవ్,మేకల రమ, సంపత్ నాయక్, జువ్వాడి తిరుపతి, హేమంత్,శ్రావణ్,బిర్లా స్వాతి, ఉదయ భాస్కర్,అరవింద్ పూజ, వినయ్,నునావత్ శ్రీనివాస్,జహంగీర్, అంజయ్య, బోయిని విష్ణు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు



**జనసైన్యం సిటి**
జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ నరేడ్ల ప్రశాంత్ రెడ్డి గారిని టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ నరేడ్ల ప్రశాంత్ రెడ్డి గారు ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం టీఎన్జీవోల సంఘం నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, టీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తోట రామస్వామి, జిల్లా కార్యదర్శి శంకర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పట్టణ అధ్యక్షులు మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆ..లేఖి

## అంజన్నను జర్నలిస్టుగా మార్చింది

జనసైన్యం సిటి బ్యూరో

**సీనియర్ జర్నలిస్టు, అసెంబ్లీ మీడియా కమిటీ మెంబర్ బుర్ర ఆంజనేయులు గౌడ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఈ సందర్భముగా బుర్ర ఆంజనేయులు గౌడ్ పై జనసైన్యం దినపత్రిక ప్రత్యేక వ్యాసం**

**బుర్ర ఆంజనేయులు గౌడ్ మూడున్నర దశాబ్దాల జర్నలిజం కెరీర్ అంతా అక్షరమే ఆయుధంగా..**

**ప్రజాహితమే ప్రయాణంగా సాగుతూ వస్తుంది.**

**సామాజిక ఉద్యమకారుడు, కమ్యూనిస్టు నాయకుడైన తన తండ్రి స్వర్గీయ బుర్ర కొండయ్య ఆశయాలనే ఆస్తిగా, సమాజ శ్రేయస్సునే శ్వాసగా తీసుకుని తన అక్షరయాత్రను సాగిస్తున్నారు.**

ఆయన ఏడో తరగతి చదువుతున్న వయసులోనే ప్రజా సమస్యలపై, తాను పుట్టి, పెరిగిన ఎలిగేడు గ్రామంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల వెనుకబాటు తనపై ఆనాడే వివిధ ప్రముఖ దిన పత్రికలతో పాటు రేడియో, దూరదర్శన్ లకు లేఖలు రాస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, అధికారులు స్పందించేలా తన కలం ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చాడు. పదవ తరగతి వరకు వరుసగా మూడేళ్ల పాటు లేఖల ద్వారా ప్రజా సమస్యలకు గొంతుకగా నిలిచి, తన సామాజిక స్పృహతో పత్రికా యాజమాన్యాల ప్రశంసలు అందుకున్నారు. ఇటు లేఖలు రాస్తూనే మరోవైపు AISF విద్యార్థి సంఘం సుల్తానాబాద్ తాలుకా కార్యదర్శిగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమించారు. ఆ క్రమంలోనే "లెనిన్ లేఖా రచయితల సంఘం"ను స్థాపించి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సంఘంలో అనాటి ప్రముఖ కార్టూనిస్టులు, సాహితీకారులు, రచయితలు సభ్యులుగా కొనసాగారు. తన లేఖా రచనను చూసిన ఆనాటి పత్రికల ఎడిటర్లు, బ్యూరో చీఫ్ లు విలేకరిగా పనిచేసే అవకాశం ఇస్తామని, లేఖల ద్వారా కన్నా జర్నలిస్టుగా ప్రజా సమస్యలను మరింత ఎక్కువగా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కోరారు.

దీంతో బుర్ర ఆంజనేయులు గౌడ్...1989..90 లో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ తీసుకొని, అదే సమయంలో

కరీంనగర్ కేంద్రంగా వెలువడుతున్న "జీవగడ్డ" అనే స్థానిక సాయం కాలం దిన పత్రికలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో విలేకరిగా పత్రికారంగంలో అడుగుపెట్టారు.

కేవలం 15 ఏళ్ల వయసులో జర్నలిస్ట్ గా ఎంట్రీ ఇచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పిన్న వయస్కుల్లో జర్నలిస్ట్ అయిన వారిలో ఆయన ఒకరిగా నిలిచారు.

ఇంటర్ చదువుతూనే జర్నలిస్ట్ గా రాణిస్తున్న బుర్ర ఆంజనేయులు గౌడ్.. పాత్రికేయని గా ఎంతో బిజీగా ఉన్నా, ఆయన తన చదువు విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఉన్నత విద్యతోనే జర్నలిస్ట్ గా ఉన్నత స్థానంలో ఉండొచ్చని భావించిన ఆయన... డిగ్రీ, డబుల్ పీజీ పూర్తి చేసి చదువులోనూ తన ప్రతిభను చాటుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి MA ( political science) పట్టాను, ఆ తర్వాత పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుంచి (Master Degree in Journalism & Mass Communication) జర్నలిజంలో మాస్టర్ డిగ్రీ మాస్ కమ్యూనికేషన్ లో పట్టా పొందారు.

### జీవగడ్డ రిపోర్టర్ గా బుర్ర ఆంజనేయులు గౌడ్

**ఇటు జీవగడ్డ రిపోర్టర్ గా పనిచేస్తున్న స్వల్ప కాలంలోనే... ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రముఖ దిన పత్రిక ఉదయంలో అక్కడే పనిచేసే అవకాశం వచ్చింది. దీంతో అందులో ఆయన చూపిన నిబద్ధతకు, నిష్పక్షపాతంగా రాసిన వార్తలకు మెచ్చిన యాజమాన్యం...**

### 1992లో జిల్లా కేంద్రమైన కరీంనగర్ లో

రిపోర్టర్ గా పనిచేసే అవకాశం కల్పించింది. ఆ సమయంలో ఆయనకు అక్కడి సీనియర్ జర్నలిస్టులతో మంచి స్నేహం ఏర్పడింది. వారిలో ఆయన జర్నలిజం గాడ్ ఫాదర్ అంకం రవి గారు ( ఆంధ్ర ప్రభ ), కొండా లక్ష్మణ్ ( ఈనాడు ), నగునూరి శేఖర్ ( ఆంధ్ర జ్యోతి) .ఉన్నారు. ఆయన జర్నలిస్ట్ గా సక్సెస్ కావడానికి ఈ ముగ్గురితో స్నేహం ఎంతో కలిసి వచ్చింది.

### చొక్కారావు చే కంప్యూటర్ బ్రెయిన్ గా ప్రశంసలు

ఆ సమయంలో ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలను బలంగా ప్రభావితం చేస్తున్న వారిలో ఒకరైన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సమకాలికుడు, నికార్సైన నిజాయితీపరుడు స్వర్గీయ జువ్వాడి చొక్కారావు కరీంనగర్ ఎంపీగా(ప్రస్తుత మంత్రి పోన్నం ప్రభాకర్ )గారి గురువు చొక్కరావు ఉన్నారు. అప్పుడు ఆయన ఒక ముఖ్యమైన అంశంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం ప్రతినిధిగా ఆంజనేయులు గౌడ్ హాజరై..చొక్కారావు చెప్పిది రాసుకోకుండా, వింటున్నారు. మిగతా జర్నలిస్టులు మాత్రం తల ఎత్తకుండా సీరియస్ గా రాసుకుంటూ ఉంటే...నూనుగు మీసాల పిల్లోడు అయిన ఆంజనేయులు తాను చెప్పింది రాసుకోకపోవడంపై ఆ పెద్ద మనిషికి ( చొక్కారావు ) చిర్రెత్తుకొచ్చింది.

'ఏం రా.. బాబు, ఏం రాసుకుంటలేవ్.. మీ ఎడిటర్ గజ్జెల మల్లారెడ్డితో మాట్లాడాలా..? అంటూ హెచ్చరించారు. పక్కనే ఉన్న ఆయన ముఖ్య అనుచరుడు జేవీ నర్సింగరావు..

కలుగజేసుకొని ఆయన రాసుకోరు సర్.. వార్త బాగానే ఇస్తారని చెప్పారు. చొక్కారావు తెల్లారి ఉదయం దిన పత్రిక చూస్తే అందులో అరపేజీ వార్త.. ఒక్క పాయింట్ మిస్ కాకుండా అద్భుతమైన లీడ్ తో వచ్చింది. అంతే చొక్కా రావు వెంటనే నర్సింగరావుకు తన కారు ఇచ్చి ఆంజనేయులు గౌడ్ ను పిలిపించుకున్నారు. ఏం బాబు... నిన్న నేను చెప్పింది రాసుకోకుంటే నాకు కోపం వచ్చింది. కానీ ఇవ్వాళ పేపర్ చూస్తే నువ్వే బాగా రాశావ్.. నీది కంప్యూటర్ బ్రెయిన్ రా.. అంటూ... అభినందించారు. అంత గొప్ప నాయకుడు ఆంజనేయులు గౌడ్ ను మెచ్చుకోవడం.. జర్నలిస్ట్ గా ఒక గొప్ప అవార్డు వచ్చినట్లుగా ఆయన ఇప్పటికీ సంతోషిస్తారు.

### గాడ్ ఫాదర్ గా అంకం రవి

**1994లో ఉదయం మూతపడిన అనంతరం ప్రస్తుత V6.. వెలుగు సీఈవో, చీఫ్ ఎడిటర్ అంకం రవి గారు ఆనాడు కరీంనగర్ లోనే ఆంధ్రభూమి స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తుండడంతో..**

**అందులో అవకాశం ఇచ్చారు. ఇక అప్పటి నుంచి అంకం రవి గారి మార్గదర్శనంలో..బుర్ర ఆంజనేయులు గౌడ్ జర్నలిజంలో వెనుతిరిగి చూడలేదు. అంకం రవి గారితో ఆంధ్ర భూమి తర్వాత ఆంజనేయులు... ఆంధ్రజ్యోతి, వార్త, ఆంధ్ర ప్రభ, సూర్య దిన పత్రికల్లో...ఆ తర్వాత జీ తెలుగు న్యూస్, ఐ న్యూస్, వంటి ప్రముఖ టీవీ ఛానెల్స్ లో పనిచేసి తనదైన ముద్ర వేశారు.**

**ఆ తరువాత అంకం రవి CEO గా ఉన్న V6 న్యూస్ ఛానెల్ లో హైదరాబాద్ లో విలేకరిగా పనిచేసేందుకు కరీంనగర్ నుంచి అక్కడికి వెళ్ళారు. అందులో పనిచేస్తున్న క్రమంలో...అదే మీడియా హౌజ్ నుంచి వెలుగు దినపత్రిక రావడంతో బుర్ర ఆంజనేయులు గౌడ్ కు ప్రింట్ మీడియాలో ఉన్న అనుభవంతో తిరిగి వెలుగులో ఎంట్రీ ఇచ్చి, ప్రస్తుతం చీఫ్ రిపోర్టర్ గా కొనసాగుతున్నారు. ఇప్పుడు అత్యంత కీలకమైన అసెంబ్లీ మీడియా కమిటీలో ఆయన సభ్యునిగా కొనసాగుతున్నారు.**

### 36 ఏళ్ల సుదీర్ఘ పాత్రికేయ ప్రస్థానంలో

36 ఏళ్ల సుదీర్ఘ పాత్రికేయ ప్రస్థానంలో అక్షరాన్ని ఆయుధంగా, నిజాన్ని నినాదంగా, ప్రజా సమస్యలను తన ధ్యేయంగా మలుచుకుని నిరంతరం ముందుకు సాగుతున్నారు. వృత్తిపరంగానే కాదు... జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడారు. ఆ సంఘానికి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించి పాత్రికేయ సమాజానికి తనవంతు సేవలందించారు.

అక్షరానికి అంకితభావం... వృత్తికి విలువ...నీతి, నిజాయితీ..ఇవే బుర్ర ఆంజనేయులు గౌడ్ గారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే చిరునామాలు...జర్నలిస్ట్ గా బుర్ర ఆంజనేయులు గౌడ్ గత 36 ఏళ్లలో ఎన్నో ఎత్తు పల్లాలను చూశారు. సంతోషం వస్తే పొంగిపోకుండా, దుఃఖం వస్తే కుంగిపోకుండా, ప్రకృతిలో పున్నమి...అమాస్య ఎంత సాధారణమో, కష్టాలు, సుఖాలు కూడా అంతే అంటూ ప్రకృతిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు.



**బుర్రఆంజనేయులు గౌడ్ ఎదుగుదలలో ఆయన బాల్య స్నేహితుల సహకారం అనిర్వచనీయం. ఎలిగేడు లో.. "అ.. ఆ...ల నుంచి 10 వ తరగతి వరకు కలిసి చదివిన చెడ్డి దోస్తులు అర్శనపల్లి రాజేశ్వర్ రావు @ రాజేష్ (ఆస్ట్రేలియా), కట్ల సత్యనారాయణ, వెంగళదాస్ అశోక్ సహకారం మరువలేనిది..**

**సీనియర్ జర్నలిస్టు, అసెంబ్లీ మీడియా కమిటీ మెంబర్ బుర్ర ఆంజనేయులు గౌడ్‌కు జన సైన్యం దిన పత్రిక తరుపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు**

### ఆయనకు అండగా నిలిచిన కుటుంబం..

**ఆంజనేయులు గౌడ్ తల్లి లక్ష్మీ, సోదరుడు జగదీశ్వర్ గౌడ్ (రిటైర్డ్ హెడ్ మాస్టర్ )..వదిన రేణుకా, మరో సోదరుడు వీరస్వామి గౌడ్ (హై కోర్టు అడ్వకేట్)..వదిన వాణి, సోదరీమణులు.. (శారద..బావ స్వర్గీయ రాములు) రెండో సోదరి (సుభద్ర.. బావ సత్యనారాయణ),చిన్న సోదరి (సుజాత..రాజేందర్ (చెంగు).**



**వీరితో పాటు ఆంజనేయులు గౌడ్ సతీమణి రమ్య, కూతుళ్లు సాత్విక, రుత్విక... ప్రతి విషయంలో ఆయనకు అండగా నిలుస్తూ వారు ఇచ్చిన ప్రోత్సాహంతో. రాష్ట్ర స్థాయిలో జర్నలిస్ట్ గా తన కెరీర్ ను పాఫీగా కొనసాగిస్తున్నారు.**







# 12వ డివిజన్‌లో సర్ ప్రక్రియను ఒకే కేంద్రంలో నిర్వహించొద్దు

## అడ్వకేట్ మరియు మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ.



**జనసైన్యం సిటి**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్‌లో Enumeration Forms అందుబాటులో లేవని, SIR Forms నింపడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంతో బూత్ లెవల్ అధికారులనందరిని (BLOలు) ఒకే చోటకు సమీకరించి SIR ప్రక్రియను కొనసాగించేందుకు స్థానిక కార్పొరేటర్ చేస్తున్న ప్రయత్నాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని అడ్వకేట్ మరియు మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ పేర్కొన్నారు.సంబంధిత కార్పొరేటర్ ఎన్నిక చెల్లుబాటుపై ఇప్పటికే న్యాయస్థానంలో ఎన్నికల పిటిషన్ పెండింగ్‌లో ఉందని ఆయన గుర్తు చేశారు. అలాగే 12వ డివిజన్ పరిధిలో సుమారు 200 ఇంటి నంబర్లపై దాదాపు 1,500 బినామీ ఓటర్లు నమోదు అయ్యారనే అంశాన్ని గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో దీూా లందరిని ఒకే కేంద్రంలో ఉంచి SIR ప్రక్రియ నిర్వహించడం ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో మరింత అనుమానాలను పెంచే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ప్రజల విశ్వాసాన్ని కాపాడే విధంగా జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు.
అందువల్ల కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ మరియు వీ=ా వెంటనే జోక్యం చేసుకుని ఒకే కేంద్రంలో SIR ప్రక్రియ నిర్వహించే ప్రయత్నాలను నిలిపివేసి, ప్రతి దీూా తన పరిధిలోనే నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.గతంలో కూడా ఇదే అంశాన్ని కమిషనర్ మరియు M R O దృష్టికి తీసుకెళ్లినప్పుడు స్పందించి ఇలాంటి విధానాన్ని నిలిపివేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎ. వి రమణ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు పెరుగుతోంది



**జనసైన్యం సిటి**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకుడు సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుండటంతో ప్రజలు కాంగ్రెస్ పాలనపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇదే ప్రజాభిమానంతో వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రజల విశ్వాసం కోల్పోయి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైందని, ఆ పార్టీ పాలనలో చోటుచేసుకున్న అవినీతి ఆరోపణలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజల్లో ఇప్పటికీ చర్చ జరుగుతోందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాల్సిన ప్రతిపక్షం, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో మరింత పలుచన అవుతోందని అన్నారు.ప్రతిపక్షంగా ప్రజా ప్రయోజనాల కోసం సూచనలు, సలహాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం స్వాగతిస్తుందని, అయితే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ప్రతిపక్ష హోదా కూడా దక్కని పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్యసాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఉద్యోగాల భర్తీకి వరుస నోటిఫికేషన్లు, పెట్టుబడుల ద్వారా పరిశ్రమల ఏర్పాటు వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కృషి చేస్తున్నారని, కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చొరవ వల్లే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిందన్నారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ప్రజలను కలుస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త బాధ్యతగా భావించాలని వారు పిలుపునిచ్చారు.

# సిపిఐ కార్యకర్త సూరం కొమురయ్య మృతి చెందడం బాధాకరం.



**జనసైన్యం సిటి**
చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త సూరం కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందడం సిపిఐ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రేకొండలో సిపిఐ నేతలతో కలిసి లక్ష్మారెడ్డి, సూరం కొమురయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సూరం కొమురయ్య భారత కమ్యూనిస్టు పార్టీ లో చేరినప్పటి నుండి తుది శ్వాస విడిచే వరకు పార్టీ పట్ల అంకిత భావంతో ఉన్నాడని,గ్రామంలో ఎవరెన్ని పార్టీలు మారినా ఆయన మాత్రం మారలేదని,వారి కుటుంబం అంతా సిపిఐ లో ఉన్నారని,ప్రజా సమస్యలపై సిపిఐ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని,పార్టీ బలోపేతం కోసం గ్రామంలో కృషి చేశాడని,మంచి కార్యకర్త కొమురయ్య మృతి చెందడం బాధాకరమని,ఆయన మృతి పట్ల సిపిఐ మండల సమితి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ,వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని వల్లభాయ్ పటేల్, తేరాల సత్యనారాయణ, ముద్రకోల రాజయ్య,నాయకులు తమ్మిశెట్టి రవీందర్ ,విలాసాగరం అంజయ్య, అయిలయ్య,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇ-20 ఇంధనం: ప్రచారానికి మించి ప్రజల ప్రయోజనాలే ముఖ్యం



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

దేశంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, విదేశీ మారకద్రవ్య వ్యయాన్ని తగ్గించడం, రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు కల్పించడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని వేగంగా అమలు చేస్తోంది. ఈ లక్ష్యాలు స్వతహాగా వ్యతిరేకించాల్సినవి కావు. అయితే ఏ ప్రజా విధానమైనా దాని ప్రయోజనాలతో పాటు దుష్ప్రభావాలను కూడా సమానంగా పరిశీలించినప్పుడే అది విజయవంతమవుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ “ఇ-20 పెట్రోల్ వల్ల ఇప్పటివరకు ఒక్క ఫిర్యాదూ రాలేదు. సమస్య వచ్చిన ఒక్క కారునైనా చూపించండి” అని వ్యాఖ్యానించడం విధానపరమైన చర్చకు ముగింపు పలికే ప్రకటనలా కాకుండా, ప్రజల్లో ఉన్న సందేహాలను తేలికగా తీసుకున్నట్లుగా అనిపిస్తుంది.

ఇథనాల్ బ్లెండింగ్‌పై ప్రపంచవ్యాప్తంగా ఏకాభిప్రాయం లేదు. బ్రెజిల్‌లో అధిక శాతం ఇథనాల్ వినియోగం విజయవంతమైంది. కానీ అక్కడ దానికి అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించిన ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలు, తగిన ఇంధన పంపిణీ వ్యవస్థ, దశాబ్దాల అనుభవం ఉన్నాయి. అమెరికాలో కూడా ఇథనాల్ కలిపిన ఇంధనం విస్తృతంగా లభిస్తున్నప్పటికీ, అన్ని వాహనాలకు అధిక శాతం ఇథనాల్ తప్పనిసరి కాదు. చాలా సందర్భాల్లో వినియోగదారులకు ఎంపిక ఉంటుంది. యూరప్‌లోని అనేక దేశాలు కూడా ఇథనాల్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ, వాహన అనుకూలత, పర్యావరణ ప్రభావం, ఆహార భద్రత వంటి అంశాలను సమాంతరంగా పరిశీలిస్తూనే ఉన్నాయి. అంటే ప్రపంచ అనుభవం చెప్పేది ఒకటే...ఇథనాల్ ప్రయోజనాలున్నాయి, కానీ అది అన్ని పరిస్థితుల్లో ఒకే విధంగా పనిచేసే అద్భుత పరిష్కారం కాదు.

భారత్‌లో ప్రధాన ఆందోళన నీటి వినియోగం. చెరకు వంటి పంటల నుంచి ఇథనాల్ తయారీకి భారీగా నీరు అవసరమవుతుంది. వివిధ శాస్త్రీయ అధ్యయనాలు ఒక లీటర్ ఇథనాల్ ఉత్పత్తికి ప్రత్యక్ష, పరోక్ష నీటి వినియోగం చాలా ఎక్కువగా ఉండవచ్చని సూచిస్తున్నాయి. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇథనాల్ కోసం నీటి ఆధారిత పంటలను మరింత ప్రోత్సహించడం దీర్ఘకాలిక జల భద్రతపై ప్రభావం చూపుతుందా అనే ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి. రైతుల ఆదాయం పెరగడం అవసరమే అయినప్పటికీ, అది భవిష్యత్ తరాల నీటి వనరుల మూల్యంపై ఆధారపడకూడదు.

వాహనాల అంశంలోనూ ప్రజల్లో ఉన్న సందేహాలు పూర్తిగా నిరాధారమని చెప్పడం సరికాదు. భారతదేశంలో కోట్ల సంఖ్యలో పాత కార్లు, ద్విచక్ర వాహనాలు ఇప్పటికీ రోడ్లపై ఉన్నాయి. వీటిలో చాలా వాహనాలు ఇ-20 ఇంధనానికి అనుకూలంగా రూపొందించబడలేదు. అనేక వాహన తయారీ సంస్థలు తమ యజమాని మాన్యువల్‌లలో ఏ శాతం వరకు ఇథనాల్ కలిగిన ఇంధనాన్ని ఉపయోగించవచ్చో స్పష్టంగా పేర్కొన్నాయి. ఇంధనం వాహన తయారీదారు సూచించిన పరిమితిని మించి ఉంటే పనితీరు, ఇంధన వ్యవస్థ భాగాల మన్నిక, వారంటీ వంటి అంశాలపై ప్రభావం ఉండవచ్చని కూడా పేర్కొన్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా తయారీ సంస్థల మాన్యువల్‌లను ప్రస్తావిస్తూ ప్రభుత్వం




ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఆ వాదనతో అందరూ ఏకీభవించకపోయినా, ప్రజల్లో ఉన్న సందేహాలను పూర్తిగా తోసిపుచ్చడం కంటే వాటికి ఆధారాలతో సమాధానం ఇవ్వడం మరింత సముచితం.

ఇథనాల్‌లో శక్తి సాంద్రత పెట్రోల్ కంటే తక్కువ. అందువల్ల అదే దూరం ప్రయాణించడానికి కొంత ఎక్కువ ఇంధనం అవసరమయ్యే అవకాశం ఉంటుందని ఆటోమొబైల్ సాంకేతిక సాహిత్యం సూచిస్తుంది. దీని అర్థం ప్రతి వాహనంలో ఒకే స్థాయిలో మైలేజ్ తగ్గుతుందని కాదు; వాహనం, ఇంజిన్ రూపకల్పన, డ్రైవింగ్ పరిస్థితులపై అది ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ, వినియోగదారుల అనుభవాలను పూర్తిగా నిరాకరించడం కంటే స్వతంత్ర పరీక్షల ఫలితాలను బహిరంగంగా విడుదల చేయడం ప్రభుత్వం బాధ్యత.

ఇక్కడ మరో ముఖ్యమైన ప్రశ్న ధర. ఇథనాల్ ఉత్పత్తి వ్యయం, పెట్రోల్ ధర, పన్నుల నిర్మాణం అన్నీ వేర్వేరు అంశాలు. ఇంధన ధరలు ప్రధానంగా పన్నులు, రవాణా, మార్కెటింగ్ వ్యయాలు వంటి అనేక అంశాలపై ఆధారపడతాయి. అయితే “ఇంధనంలో ఇరవై శాతం తక్కువ ఖర్చు అయ్యే భాగం కలిసినప్పుడు వినియోగదారుడికి దాని లాభం ఎంత మేరకు చేరుతోంది?” అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. ఈ ప్రశ్నకు ప్రభుత్వం పారదర్శక లెక్కలతో సమాధానం ఇవ్వాలి. ప్రజలు చెల్లించే ప్రతి రూపాయిలో అసలు ఇంధన వ్యయం ఎంత, పన్నులు ఎంత, బ్లెండింగ్ ప్రభావం ఎంత అనే వివరాలు బహిరంగంగా అందుబాటులో ఉంటే అనుమానాలకు తావు తగ్గుతుంది.

పర్యావరణ ప్రయోజనాల విషయానికొస్తే కూడా పూర్తి చిత్రాన్ని చూపాల్సిన అవసరం ఉంది. ఇథనాల్ వాడకం వల్ల కొన్ని కాలుష్య ఉద్గారాలు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, కొన్ని ఇతర రసాయన ఉద్గారాలపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. అంతేకాదు, ఇథనాల్ ఉత్పత్తి కోసం అధిక ఎరువులు, పురుగుమందులు, నీటి వినియోగం జరిగితే మొత్తం పర్యావరణ లాభాన్ని సమగ్రంగా అంచనా వేయాల్సిందే. కేవలం వాహనం సైలెన్సర్ నుంచి వచ్చే ఉద్గారాలను మాత్రమే చూసి నిర్ణయం తీసుకోవడం సరిపోదు.

సామాజిక మాధ్యమాల్లో వాహనాల పనితీరు తగ్గిందని, ఇంజిన్ సమస్యలు వచ్చాయని కొందరు వినియోగదారులు వీడియోలు పంచుకుంటున్నారు. అలాంటి ప్రతి వీడియో నిజమే అని చెప్పడం ఎంత తప్పో, అవన్నీ “పెయిడ్ క్యాంపెయిన్” అని కొట్టిపారేయడం కూడా అంతే తప్పు. ప్రభుత్వ బాధ్యత వాటిని స్వతంత్రంగా పరిశీలించి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచడం. విధానాలపై విమర్శ వచ్చిన ప్రతిసారీ విమర్శకుల ఉద్దేశాలను ప్రశ్నించడం కంటే, ఆధారాలను సమర్పించడం ప్రజాస్వామ్యానికి బలాన్నిస్తుంది.

ఇదే సూత్రం మౌలిక సదుపాయాల విషయంలోనూ వర్తిస్తుంది. ఇటీవల సంవత్సరాల్లో దేశంలోని కొన్ని రహదారులు, వంతెనలు, సొరంగాలు లేదా ఇతర నిర్మాణ ప్రాజెక్టుల్లో ప్రారంభానికే లోపాలు బయటపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రతి నిర్మాణ వైఫల్యానికి ఒకే వ్యక్తి లేదా ఒకే శాఖను బాధ్యులను చేయడం సరికాదు. అయితే ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు స్వతంత్ర సాంకేతిక విచారణ, బాధ్యులపై చర్యలు, నిర్మాణ నాణ్యత ప్రమాణాల కఠిన అమలు తప్పనిసరి. ప్రజాధనం ఖర్చు చేసిన ప్రతి ప్రాజెక్టు నాణ్యతపై ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంది.

ప్రభుత్వ విధానాలను విమర్శించడం అంటే అభివృద్ధిని వ్యతిరేకించడం కాదు. అలాగే ప్రభుత్వ లక్ష్యాలను సమర్థించడం అంటే వాటిలోని లోపాలను కప్పిపుచ్చడం కూడా కాదు. ఇథనాల్ బ్లెండింగ్ వంటి జాతీయ విధానం విజయవంతం కావాలంటే ప్రచార సభల్లో విసిరే సవాళ్లు కాదు, శాస్త్రీయ అధ్యయనాలు, పారదర్శక సమాచారం, స్వతంత్ర పరీక్షలు, వినియోగదారుల అనుభవాలపై నిజాయితీగా స్పందించే వ్యవస్థ అవసరం. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పడం బలహీనత కాదు. అదే ప్రజాస్వామ్య పాలన బలం. ప్రజల అనుభవాలను గౌరవిస్తూ, శాస్త్రీయ ఆధారాలను బహిరంగంగా ఉంచుతూ, విధానాన్ని అవసరమైతే సవరించే వినయం ప్రభుత్వంలో కనిపించినప్పుడే ఇ-20పై నిజమైన విశ్వాసం ఏర్పడుతుంది.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



రాజుకు జన్మదిన శుభాకాంక్షలు



ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



అనూష కు జన్మదిన శుభాకాంక్షలు

# ఆర్థిక స్థిరత్వం, పర్యావరణ సుస్థిరత కోసం ఇంధన స్వయంప్రతిపత్తి

ఆచార్య : మధుసూదన్ రెడ్డి బుర్ర

(జూలై 10న "ప్రపంచ ఇంధన స్వయంప్రతిపత్తి దినోత్సవం" సందర్భంగా)




2006లో, లాస్ ఏంజిల్స్ కౌంటీ బోర్డ్ ఆఫ్ సూపర్‌వైజర్స్ సభ్యునిగా "మైఖేల్ డి. ఆంటోనోవిచ్" జూలై 10వ తేదీని "ప్రపంచ ఇంధన స్వయంప్రతిపత్తి దినోత్సవం (గ్లోబల్ ఎనర్జీ ఇండిపెండెన్స్ డే)"గా ప్రకటించారు. ఈ రోజు 1856లో జన్మించిన "నికోలా టెస్లా" పుట్టిన రోజున ఈ వేడుక నిర్వహించబడుతున్నది. శిలాజ ఇంధనాలపై ప్రపంచ ఆధారపడటాన్ని తగ్గించడానికి సౌర, పవన, జలవిద్యుత్తు, భూఉష్ణ శక్తి వంటి సుస్థిర ప్రత్యామ్నాయాలకు మారాల్సిన కీలక అవసరాన్ని ఈ రోజు నొక్కి చెబుతుంది. టెస్లా విద్యుత్ శక్తి రంగంలో అనేక ఆవిష్కరణలు చేశారు, ఇవి ఇతర శక్తి రూపాలను కనుగొనడానికి మార్గం సుగమం చేశాయి. ఈ రోజున, పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేసే కంపెనీలు ఇంధన స్వయం సమృద్ధి సమాచారాన్ని సాధారణ ప్రజలకు అందించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సమావేశాలను నిర్వహిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రఖ్యాత ఇంజనీర్, భౌతిక శాస్త్రవేత్త, భవిష్యత్ దార్శనికుడు అయిన నికోలా టెస్లాను కూడా స్మరించుకుంటారు.

### శక్తి స్వయంప్రతిపత్తి అంటే...!

శక్తి స్వయంప్రతిపత్తి, స్వయం సమృద్ధి లేదా స్వాతంత్ర్యం అంటే శక్తి సరఫరాపై నియంత్రణ కలిగి ఉండటం, దిగుమతి చేసుకున్న శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం మరియు ప్రపంచ ఇంధన మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడం. ఈ స్వయంప్రతిపత్తిని సాధించడం ఆర్థిక స్థిరత్వానికి, పర్యావరణ సుస్థిరతకు రెండింటికీ కీలకం. ఈ రోజు సౌర, పవన, భూతాప శక్తి వంటి ప్రత్యామ్నాయ ఇంధన రూపాలపై అవగాహనను ప్రోత్సహిస్తుంది. ఆటోమొబైల్స్, కాఫీ మేకర్లు, ఇంటి వంటగదులు, తాపన లేదా శీతలీకరణ వ్యవస్థలు, కట్టెలు కాల్చడం వంటి వాటికి ఏదో ఒక రకమైన శక్తి అవసరం. ఈ ప్రపంచంలోని ప్రతి మానవుడు సాలీనా సుమారు 78 దీబ (బ్రిటిష్ థర్మల్ యూనిట్లు) శక్తిని వినియోగిస్తాడు, అందువల్ల ప్రపంచ జనాభాకు ప్రతి సంవత్సరం సుమారు 575 క్వాడ్రిలియన్ దీబ శక్తి అవసరం. ప్రజలు ఉపయోగించే అత్యంత సాధారణ ఇంధన వనరులు చమురు, బొగ్గు, గ్యాస్, వీటిని శిలాజ ఇంధనాలుగా వర్గీకరించారు. శిలాజ ఇంధనాల వాడకం వల్ల వాయు/జల కాలుష్యం, భూక్షయం, గ్లోబల్ వార్మింగ్ వంటి ప్రమాదాలు ఉన్నాయి, అంతేకాకుండా చివరికి ఈ ఇంధన వనరులు అంతరించిపోయే సమస్య కూడా ఉంది. అందువల్ల, ఈ తీవ్రమైన సమస్యలు శాస్త్రవేత్తలను సౌర, పవన, అణు, భూఉష్ణ, జలవిద్యుత్ వంటి నూతన, పునరుత్పాదక ఇంధన రూపాలను కనుగొనేలా ప్రోత్సహిస్తున్నాయి. ఇవి నెమ్మదిగా పురాతన శిలాజ ఇంధనాల స్థానాన్ని భర్తీ చేస్తాయి. ఇంధన స్వాతంత్ర్యం సాధించడానికి మానవాళి ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడమే.

### ప్రపంచ ఇంధన స్వయంప్రతిపత్తి దినోత్సవం యొక్క లక్ష్యం:

పునరుత్పాదక శక్తి ఉత్పత్తి అంత సులభం కాదు మరియు అధిక ఉత్పత్తి వ్యయం కూడా వినియోగదారుడిపై పెద్ద భారం కావచ్చు. ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి, జాతీయ భద్రతను పెంపొందించడానికి ఇంధన స్వాతంత్ర్యం సాధించడం అత్యంత ఆవశ్యకమని ప్రపంచ ఇంధన స్వాతంత్ర్య దినోత్సవం నొక్కి చెబుతుంది. పునరుత్పాదక శక్తిని విస్తరించడం, గ్రిడ్‌ను ఆధునీకరించడం, రవాణాను విద్యుదీకరించడం, ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడం వంటివి ఈ రోజు యొక్క ముఖ్య లక్ష్యాలు, దృష్టి సారించే అంశాలు. మరింత సుస్థిరమైన, స్వయం సమృద్ధిగల ఇంధన భవిష్యత్తు దిశగా ప్రపంచవ్యాప్త ఉద్యమాన్ని పెంపొందించడమే ఈ రోజు యొక్క అంతిమ లక్ష్యం. ఈ రోజు కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, మనందరికీ హరిత సుస్థిరమైన భవిష్యత్తును అందించడానికి ఇంకా చేయవలసిన కృషిని గుర్తించడం కూడా దీని ఉద్దేశ్యం.

శక్తి స్వయంప్రతిపత్తిని ప్రోత్సహించడానికి మనం యువతకు పర్యావరణ అనుకూల ఉద్యోగాల కోసం సమగ్రంగా శిక్షణ ఇవ్వాలి, సమ్మిళిత ఉపాధిని పెంపొందించాలి, పారిశ్రామిక నాయకులతో భాగస్వామ్యం ఏర్పరచుకోవాలి, ఆవిష్కరణలను ప్రోత్సహించాలి, సుస్థిర భవిష్యత్తును నిర్మించాలి, ప్రపంచ జనాభాపై సానుకూల ప్రభావాన్ని తీసుకురావాలి. సౌర, పవన, భూఉష్ణ శక్తి వంటి ప్రత్యామ్నాయ ఇంధన రూపాలపై అవగాహన పెంచుదాం, పునరుత్పాదక ఇంధన రూపాల గురించి మరింత తెలుసుకోవడాన్ని ప్రోత్సహిద్దాం.

# కిమ్స్ డిగ్రీ పి.జి. కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం




**జనసైన్యం సిటి**

ఈరోజు మీ జీవితంలో ఒక కొత్త అధ్యాయానికి నా. మీరు ఎన్నో కలలు, ఆశయాలతో ఈ కళాశాలలోకి అడుగుపెట్టారు. కేవలం పుస్తకాలలోని చదువును నేర్చుకోవడమేకాదు, మీలోని ప్రతిభను వెలికి తీసి, మిమ్మల్ని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే మా కళాశాల ముఖ్య ఉద్దేశ్యం అని కిమ్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిమ్స్ విద్యా సంస్థల వైస్ ఛైర్మెన్ సాకేత్ రామారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు . కళాశాల ప్రిన్సిపాల్ అర్జున్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకిత భావం, పట్టుదల, అవకాశాలను అందుకోవడం, మరియు నిరంతర అభ్యాసం వల్ల మీ భవిష్యత్తు ఉన్నత శిఖరాలను అందుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆ అధ్యాపకులు తిరుపతి, నరేష్, జలందర్, సంపతీకుమార్, అనూష, రజిని, రాజీకుమార్ మహేష్, జోత్స్న, రవళి, అంజలి, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు, ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో 350 మందికి పైగా & నూతన డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ కు సంపూర్ణ మద్దతు



**జనసైన్యం సిటి**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి జరుగుతున్న విద్యాసంస్థల బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, బంధు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి బీమా సాహెబ్ తెలిపారు..

ప్రవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని రేపు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బంధు కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్ తెలిపారు.

# రేపాక గ్రామములో రేపు ఉచిత కంటి శిబిరం




**జనసైన్యం సిటి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామములో రేపు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు లయన్స్ క్లబ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని లయన్స్ క్లబ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్షుడు రోండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు.. రేకుర్తి ఆసుపత్రి సహకారం తో పాటు ముక్యంగా రేపాక గ్రామము లో ఏర్పాటు చేయడం గ్రామ సర్పంచ్ కథా మల్లేశం మరియు వారి పాలక మండలి సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందని వారు గ్రామ పంచాయతీ ఆవరణలోనే ఈ కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని మానవునికి అన్నిటి కంటే ముఖ్యం కళ్ళు అవి లేకుంటే ఎలా ఉంటుందో ఊహించుకోవడం చాలా బాధగా ఉంటుంది అని అన్నారు.అందుకే మా లయన్స్ క్లబ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ మరియు రేకుర్తి వారి ఆధ్వర్యంలో ఎప్పుడూ కూడా జిల్లాలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అందులో భాగంగా నే రేపు రేపాక గ్రామము లో ఉన్న ప్రజలు మాత్రమే కాకుండా చుట్టూ పక్కల ఉన్న గ్రామాల్లోని వారు వచ్చి వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని చేయించుకున్నవారిని ఆపరేషన్ కోసం సెలెక్ట్ అయినవారి అదే రోజు సాయంత్రం 4 గంటలకు మా లయన్స్ క్లబ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో రేకుర్తి ఆసుపత్రి కి తీసుకెళ్లి కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది కంటి ఆపరేషన్ అయిన తర్వాత మళ్ళీ వారిని మరుసటి రోజున మళ్ళీ వారి గ్రామాల్లో దింపడం జరుగుతుంది కాబట్టి ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వీరగోని శ్రీనివాస్ సేవలకు నామినేటెడ్ వరించేనా?



**జనసైన్యం సిటి**

నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరి ష్కారం కోసం తపించే నాయకులకు పదవులు ఇస్తే పార్టీలకు బలం పెరుగుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో కృషి చేస్తున్నప్పటికీ వారికి ఎలాంటి పదవులు వరించటం లేదని అసహనాలు వ్యక్తమవుతున్నాయి. కష్ట కాలంలో ఉన్న కాంగ్రెస్ కు వెన్నుదన్నుగా నిలబడి నాటి అధికార పార్టీలతో పోరాడిన నాయకులకు నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ తగిన గుర్తింపు లభించకపోవడం తో నిరీక్షణ తప్పడం లేదు. ప్రజలకు అత్యంత దగ్గరగా ఉంటూ నమ్ముకున్న ఒకే పార్టీ లో కొనసాగుతున్న నాయకులకు నామినేటెడ్ పదవులు వస్తాయని ప్రజలు అభిమానులు ఆశతో ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడుస్తున్నప్పటికీ సీనియర్ నాయకులకు నామి నేటెడ్ పదవులు దక్కకపోవడంతో నిరాశ గృహాలతో కాలం ఎల్లదిస్తున్నారు. అందులో ఒకరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరగోని శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. కరీంనగర్ నగరంలోనే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి గుర్తింపు కలిగిన నాయకునిగా వీరబోని శ్రీనివాస్ గౌడ్ కు ప్రజల్లో పేరు ఉంది. యుక్త వయసులోనే నిరుద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా వీరగోని శ్రీనివాస్ గౌడ్ నాలుగు దశబ్దాలుగా ప్రజల మంచి చెడులకు దగ్గర గా ఉండి తన బాధ్యత గా తొడ్పాటును అందిస్తున్నారు.యువత కు, పేదప్రజల కు ఏ ఆపదలో నైనా ముందుంటారు. సామాజిక సేవకులుగా మంచి గుర్తింపు పొందుతున్నప్పటికి కాంగ్రెస్ పార్టీ ని కరీంనగర్ లో బలపరచటానికే క్రింది స్థాయి నుండి ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ లో జిల్లా, రాష్ట్ర స్థాయి లో అనేక బాధ్యత లు చేపట్టి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు. ఇలాంటి నాయకులను పార్టీ గుర్తించి కనీసం మంచి నామినేటెడ్ పోస్ట్ ఇస్తే ఇంకా ఎంతటి శ్రమకైనా ఓర్చి బాధ్యత యుతంగా పనిచేస్తారని పలువురు చెప్పుకొంటున్నారు. ముఖ్యమంత్రి స్థాయి నాయకులనుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరా టాలు చేస్తూ ఫలితాలు సాధించి మన్ననలు పొందిన చరిత్ర వీరగోని శ్రీనివాస్ కు ఉన్నది. కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకునిగా ఉంటూ అనేక ఎన్నకల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేం దుకు శ్రమిస్తున్నారు. ఏలాంటి ప్రలోబాలకు లొంగకుండా తను నమ్మిన నిజాయితీ తో నిస్వార్థం గా పనిచేస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వీరగోని శ్రీనివాస్ ను గుర్తించి ఉన్నతమైన నామినే టెడ్ పదవి ఇస్తే కరీంనగర్ నియోజకవర్గం లో ప్రజలకు ఒక అండగా ఉండే ప్రతినిధి గాఉంటారని, కరీంనగర్ లో బడుగు బలహీన వర్గాల కు దగ్గరగా నిలిచిన నాయకునితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెందుతుందని ప్రజల్లో ఆశాభావం వ్యక్తం అవుతుంది. ఇటీవల విరగోని శ్రీనివాస్ కూడా తమకు సూడా చైర్మన్, కాని రాష్ట్రాస్థాయి నామినేటెడ్ పదవి కాని ఇవ్వాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర మంత్రులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, పార్టీ ప్రముఖ నేతలకు తమ వినతి పత్రాలు పంపారు. అధిష్టానం తన ను గుర్తించి ఏ పదవి అప్పగించి న అది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పెరిగేలా, పేద ప్రజల కు అండగా నిలిచేందుకు అంకితంగా ఉంటానని ఆయన స్పష్టం చేస్తున్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో నమూనా ఎన్నికలు

**జనసైన్యం సిటి**

స్థానిక కొత్తపల్లి మండలం,పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి మంత్రి మండలిని ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి మరియు సాంస్కృతిక రంగానికి లీడర్లను మరియు డిప్యూటి లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా పలు విధులను విద్యార్థులు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యత ను మరియు విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని అన్నారు.

విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా మరియు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్రపాత్రో, భవాని, నిఖిల మరియు సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.







## పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం



**జనసైన్యం సిటి**

మల్కాజిగిరి. బోడుప్పల్ వాసవి నగర్ లో శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ స్థల దాత శ్రీ పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్మించే ఆలయ నిర్మాణం అత్యంత వైభవం గా జరిగే కార్యక్రమం లో భాగంగా నేడు "" ద్వార బంధం "" కడప పూజ కార్యక్రమం వేద పండితుల సారద్యం లో శోభా రాణి వెంకటేష్ గుప్తా కుటుంబ సభ్యులు. బోడుప్పల్ పుర ప్రముఖులు. వాసవి క్లబ్. వైశ్య కుటుంబ సభ్యులు.రా చెరువు పరిసర కాలనీ ల కుటుంబ సభ్యులు మొదలైన అనేక మంది భక్తుల సందడి లో భక్తి శ్రద్ధ లతో ఎంతో వైభవం గా ఘనంగా కడప పూజ కార్యక్రమం దిగ్విజయం గా జరిగింది ఇట్టి పూజకు హాజరు అయిన ప్రతీ ఒక్కరు ఆలయ నిర్మాణ ప్రధాత కి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తూ వారికి అన్ని విధాలుగా భగవంతు ని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు... ఈ సందర్భంగా నిర్మాణ సభ్యులు ఇందులో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఆలయ నిర్మాణం లో సహకారం అందిస్తున్న వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేస్తూ దాతలు ఇంకా ముందుకు రావలసిన దిగా విజ్ఞప్తి చేసారు....

## ఖబడ్దార్ బీఆర్ఎస్ నాయకులారా...



**జనసైన్యం సిటి**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ బ్రిడ్జి అంశంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. రేకొండ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందె సురేష్ మాట్లాడారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీకి ప్రజల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి రేకొండ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేసిన నాయకులు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చి డ్రామాలు ఆడటం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రేకొండ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి నిబద్ధత ఉందని, బ్రిడ్జి నిర్మాణంతో పాటు అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై బీఆర్ఎస్ నాయకులు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. రాజకీయ లబ్ధి కోసం మంత్రి ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. "ఖబడ్దార్ బీఆర్ఎస్ నాయకులారా... మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ప్రతి అబద్ధానికి ప్రజల ముందే వాస్తవాలతో సమాధానం ఇస్తాం. విమర్శలకు ముందు మీ పదేళ్ల పాలనలో చేసిన వైఫల్యాలకు సమాధానం చెప్పండి" అని హెచ్చరించారు.చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందె సురేష్ మాట్లాడుతూ, రేకొండ బ్రిడ్జి పేరుతో బీఆర్ఎస్ నాయకులు చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. "పదేళ్లు అధికారంలో ఉండి రేకొండ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయని మీరు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు. ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోంది. రేకొండ బ్రిడ్జి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది. అసత్య ప్రచారాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ గట్టిగా తిప్పికొడుతుంది" అన్నారు.రేకొండ ప్రజల అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలోసర్పంచులు మార్క రాజ్ కుమార్, కొంకట మౌనిక, అలువల శంకర్, డిసిసి జిల్లా కార్యదర్శిలు బడుకోలు దేవేందర్ రెడ్డి ,సాంబారి బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు గాదపాక సునీల్, మురహర రెడ్డి, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పూదరి వేణు, ఎలగందుల లక్ష్మణ్, దోమ శ్రీనివాస్ రెడ్డి, జున్నూరు ఐలయ్య, కాంతాళ మైపాల్ రెడ్డి, గడ్డం అనిల్, దొడ్ల రమణారెడ్డి, పరుపాటి జయపాల్ రెడ్డి, వర్ణ కొండాల్ రెడ్డి, పరుపాటి వెంకటరెడ్డి, కొలిపాక వేణు, మామిడి చంద్రయ్య, కొలిపాక కుమారస్వామి, జినుకల అజయ్, రాగుల సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ నుండి కలెక్టరేట్ వరకు ఉన్న 'స్ట్రామ్ వాటర్ డ్రైన్' పై స్లాబ్ నిర్మాణం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలోని ఎస్.బి.ఎస్ (SBS) ఫంక్షన్ హాల్ నుండి కలెక్టరేట్ వరకు ఉన్న ఓపెన్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ (Open Storm Water Drain) ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ఇండ్ల మధ్యలో ఉన్న ఈ అతిపెద్ద ఓపెన్ డ్రైన్ వల్ల ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఈ ప్రాంతం అంతా వరద కాలువల వల్ల జలమయం అయ్యేదని ఆయన గుర్తుచేశారు.దీనిని నివారించడానికి సుమారు 22 సంవత్సరాల క్రితం ఈ స్ట్రామ్ వాటర్ డ్రైన్‌ను నిర్మించినట్లు తెలిపారు.అప్పటి నుండి ఇప్పటి వరకు ఇళ్లలోకి నీళ్లు మురుగు రాకుండా, చుట్టుపక్కల ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ఈ కాలువ కాపాడుతూ వచ్చిందని ఆయన పేర్కొన్నారు.అయితే, నిర్మాణం జరిగి 22 ఏళ్లు కావడంతో ఇది చాలా చోట్ల కూలిపోయి శిథిలావస్థకు చేరుకుందని వివరించారు.కరీంనగర్ నగరం నుండి వచ్చే వరద నీటిలో 20 శాతానికి పైగా నీళ్లు ఈ కాలువ గుండానే వెళ్తాయని ఆయన తెలిపారు.గతంలో ఈ కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయి ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనలు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. కరీంనగర్ నగరంలో ఉన్న నాలుగు మురికి కాల్వలలో ఇది ఒక ప్రధాన మురికి కాలువ. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా కాలువ పాడైపోయిన చోట పునర్నిర్మాణం చేయడంతో పాటు, అవసరమైన చోట రిటైనింగ్ వాల్స్ నిర్మించి, డ్రైనేజీ మొత్తం కవర్ అయ్యేలా పైభాగంలో స్లాబ్ వేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల కాలువ నుండి వచ్చే దుర్వాసన అరికట్టడమే కాకుండా, వర్షాకాలంలో ఎలాంటి ప్రాణాపాయం, ప్రమాదాలు జరగకుండా వరద నీటి ప్రవాహానికి ఇది అత్యంత కీలకమైనది కావడంతో, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిర్మిస్తున్నట్లు సునీల్ రావు వెల్లడించారు.

ఈ నిర్మాణ పనులకు సంబంధించి తక్షణమే అంచనాలు రూపొందించి, పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. రాబోయే వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు గట్టు స్వామి, కాలిద్ మరియు కాలనీవాసులు ఆంజనేయులు, వామన్ రావు, శంకరయ్య, సత్యం, సురేందర్, లక్ష్మణమూర్తి, నారాయణ గౌడ్, కనకయ్య మరియు మిగతా కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తేనే రాజకీయ మైత్రి



**జనసైన్యం సిటి**

హనుమకొండ : రాష్ట్రంలో ప్రజాసమస్యలు పరిష్కరిస్తేనే కాంగ్రెస్ తో కమ్యూనిస్టుల రాజకీయ మైత్రి కొనసాగుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరిధిలోని గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో ఇండ్ల కూల్చివేత జరిగిన ప్రాంతాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పల్లా వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో కూల్చివేయబడిన సురవరం సుధాకర్ రెడ్డి భవన్ తో పాటు వందలాది పేదల గుడిసెలను పరిశీలించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాగా ప్రజల మనసుల్లో నిలిచి పోవాలంటే పేదల గురించి ఆలోచించాలని సూచించారు. పేదలకు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే వారి గూడును కూల్చివేయడం దుర్మార్గమని అన్నారు. ఐదేళ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కూల్చి వేయడమేమిటని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు ఎప్పుడూ ప్రజల పక్షమే ఉంటారని, కాంగ్రెస్ మిత్రుత్వం కొనసాగాలంటే పేదల సమస్యలు పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులు పోరాటం చేస్తే మేం అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల తరుపున తాము చేస్తున్న పోరాటంలో పట్టాలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని సూచించారు. గుండ్ల సింగారంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి తమది ప్రజాపాలనగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకోవాలని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి



తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేదలకు భూములు, గృహ వసతి కోసం కమ్యూనిస్టులే నిరంతరం పోరాడుతున్నారని గుర్తుచేశారు. నిరుపేదలు ఎంతో ఆశతో కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపిస్తే, నేడు వారి ఇండ్లను కూల్చి రోడ్డున పడేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేతలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని అన్నారు. హనుమకొండ గుండ్ల సింగారంలో సర్వే నెంబర్లు 174,175లలో నేడు చెరువు శిఖం భూమి లేనే లేదని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు 1360 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని అన్నారు. గత ఐదేళుళ్గా అక్కడ పేదలు సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదలకు గూడు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గుండ్ల సింగారంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు ఇవ్వాలనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని, శాసన సభలో సైతం ఒత్తిడి తెస్తామని అన్నారు. పేదల పోరాటం వృధా కాదని, పట్టాలు సాధించుకునేంత వరకూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, నల్లు సుధాకర్ రెడ్డి, వలి ఉల్లా ఖాద్రీ, మండల కార్యదర్శి ఎన్ అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వుట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, కొట్టేపాక రవి, జిల్లా నాయకులు రాజ్ కుమార్, మాలోత్ శంకర్ నాయక్, గుంటి రాజేందర్, అలువాల రాజు, పూజారి అమృతయ్య, కోడెపాక బాబు, మామునూరి దామోదర్, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, తాటికొండ ప్రశాంత్, మాలోత్ మంగ, నలువాల సంధ్య, తాటికంటి మమత, గుంటి రజిత, గిన్నారపు రోహిత్, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భూపోరాట కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆరోగ్యం పట్ల ప్రణామ్ డే కేర్ సెంటర్ శ్రద్ధ




**జనసైన్యం సిటి**

వృద్ధుల ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయరాదని ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా. లవకుమార్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రం ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో గురువారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు అధ్యక్షతన జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సులో లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధుల సౌకర్యార్థం ప్రతి వారం ఒకప్రత్యేక వైద్య నిపుణుచే పరీక్షా శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోజు శిబిరంలో పాల్గొన్న ప్రముఖ నరాల వాద్యులు డా. కె. రంజిత్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధులు ప్రత్యేకించి షుగర్ వ్యాధి ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మధుమేహం ఎగుడు దిగుడు జరిగే సందర్భాలలో నరాలకు సంబంధించిన వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని అన్నారు. శిబిరంలో పాల్గొన్న 36 మంది వయోవృద్ధులకు పరీక్షలు నిర్వహించి సలహాలు ఇచ్చి అవసరార్ధులకు మందులు కూడా ఉచితంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువులు వయో వృద్ధులు మాట్లాడుతూ డే కేర్ సెంటర్ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు అల్లాడి ప్రభాకర్ రావు, గాదె క్యాథరిన్, డా. చంద్రగిరి రాజమౌళి, పేర్వారం ప్రభాకర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు పెద్ది హరిబాబు, జగదీశ్వర చారి, డా. జి. సీతారాం, ఎల్. శంకర్లింగం, కీర్తి నర్సయ్య, అల్లాడి మోహన్ రావు, మంగ బిక్షపతి, నీల మధుసూదన్, నీల వెంకటేశ్వర్లు, జిల్లా నారాయణ, మల్లం ప్రసాద్, చేటిపల్లి ఉమ, కన్న సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా పక్షాన డా. రంజిత్ కుమార్ ను సన్మానించారు.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ బావులను కూడ్చండి



**జనసైన్యం సిటి**

గునుకుల కొండాపూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి వ్యవసాయ బావులను కూర్చోండి సర్పంచ్ ....సొల్లు అజయ్ వర్మ... గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పరకాల మీద దొమ్మటి మల్లయ్య గునుకుల గోపాల్ రెడ్డి కొంకటి అంజయ్య అనే మూడు వ్యవసాయ బావులు ప్రమాదకరంగా రోడ్డుకు ఆనుకొని ఉన్నాయి ఈ రైతులకు నష్టపరిహారం అందించి ఈ బావులను కూర్చాలని రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నాయి ఈ రైతులు చాలా పేదవారు ఈ రైతులు వ్యవసాయం చేసుకొని జీవిస్తారు నీళ్ల కోసం ఈ బావులు వాడుకొని వ్యవసాయం సాగు చేస్తారు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు ఈ యొక్క బావులను కూర్చి వీరికి న్యాయం చేసి నష్టపరిహారం అందించి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి బావులను కూర్చాలని అధికారులను కోరుతున్నాం రోడ్డు కాంట్రాక్టర్ డబుల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్న తరుణంలో కాంట్రాక్టర్ కనీసం ఆ బావుల గురించి రైతులకు ఏమాత్రం నష్టపరిహారం ఇస్తామని వారికి చెప్పలేదు ఇప్పటికైనా కాంట్రాక్టర్ గాని జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూసి ఈ యొక్క బావులపై నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది ఆ బావులను ఈరోజు ఆ బావులను సందర్శించిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఉపసర్పంచ్ రాజు కార్యదర్శి రాజేష్.

# యువతి వివాహానికి కరీంనగర్ డెయిరీ పుస్తెమట్టెలు అందజేత



**జనసైన్యం సిటి**

రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం ఓబులాపూర్ గ్రామంలో పాడిరైతు ఏనుగుల భాస్కర్-శిరీషల కూతురు లహరి వివాహానికి కరీంనగర్ డెయిరీ పుస్తెమట్టెలు అందజేసిన రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి ఈసందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమట్టెలు అందజేశామని తెలిపారు ఈకార్యక్రమంలో ఓబులాపూర్ పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు ఏనుగుల సుధాకర్ సెక్రటరీ చింతలఠాణ లక్ష్మీరాజం టెస్టర్ ఏనుగుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులను ప్రోత్సహించాలి




**జనసైన్యం సిటి**

జిల్లాలో లోటు వర్షపాతం నమోదవుతున్నందున, ఎల్ నినో ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, వానాకాలం సాగు, తదుపరి కార్యాచరణ అంశంపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో మాట్లాడారు.

కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు లోటు వర్షపాతం ఉందని, ఎల్ నినో ప్రభావం కూడా కనిపిస్తున్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు సమావేశాలు నిర్వహించి రైతులకు సూచనలు అందించాలన్నారు. ఆరుతడి పంటలు, పప్పు ధాన్యాలు, తృణ ధాన్యాలు, నూనె గింజలు, కూరగాయలు వంటి పంటల సాగు ఆవశ్యకత తెలియజేయాలని ఆదేశించారు. దీనివల్ల ఎల్ నినో ప్రభావాన్ని కొంతమేర అధిగమించవచ్చని, రైతులకు నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు. జిల్లాలో బావులు, బోరుబావుల ద్వారా కూడా ఎక్కువ మొత్తంలో పంటలు సాగు అవుతున్నందున, ఆరుతడి పంటలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, తక్కువ నీటితో పంట చేతికి వస్తుందని అన్నారు.

ఆన్లైన్ ద్వారా యూరియా అమ్మకాల ప్రక్రియ కొనసాగుతున్నందున జిల్లాలో ఎరువుల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులూ ఉండబోవని అన్నారు. యూరియా అమ్మకాల ప్రక్రియను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన ఏదు రకాల సన్న వడ్లను మాత్రమే సాగు చేయాలని, తద్వారా బోనస్ పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ రకాలను ప్రతి రైతుకు తెలియజేయాలని అన్నారు. ప్రతి రైతు వేదికను ఉపయోగించుకొని స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో రైతులకు వానాకాలం వ్యవసాయానికి సంబంధించిన ప్రతి సూచన తెలియజేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నీటి లభ్యత, విడుదల తదితర అంశాలపై పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, వ్యవసాయ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో రైతు శ్రేయస్సు కోసం పనిచేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు, వాతావరణ సూచన, పంటల ఎంపికపై మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు మండలాల వారీగా సమీక్షిస్తానని తెలిపారు. అధికారుల సూచనలు రైతులు పాటించాలని, ఎలాంటి వదంతులను నమ్మవద్దని కోరారు. ఎల్ నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వీబీజిరామ్ జి పథకం అమలుకు సరైన ప్రణాళిక రూపొందించి కూలీలకు వీలైనన్ని ఎక్కువ పని దినాలు కల్పించాలని తెలిపారు.

# హైదరాబాద్‌లోని బస్తీ దవాఖానాల తనిఖీలకు ప్రత్యేక అధికారుల నియామకం.



**జనసైన్యం సిటి**

హైదరాబాద్ జిల్లా పరిధిలోని 169 బస్తీ దవాఖానల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను ఈనెల 10 వ తేదీన క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ తనిఖీలను సమన్వయం చేస్తూ తనతో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా రాబోయే రెండు మూడు రోజుల పాటు ఎంపిక చేసిన ముఖ్యమైన బస్తీ దవాఖానలను స్వయంగా తనిఖీలు చేస్తామని వెల్లడించారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు బస్తీ దవాఖానలను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడమే ఈ ప్రత్యేక పర్యవేక్షణ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు.బస్తీ దవాఖానల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే మందుల నిల్వలు, ప్రయోగశాల సేవలు, పరిశుభ్రత, అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి లోపాలను వెంటనే సరిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో బస్తీ దవాఖానలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వర్షాకాలంలో ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రతి బస్తీ దవాఖాన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేయాలి అని సూచించారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో తమ పరిధిలో ఉన్న బస్తీ దవాఖానలను స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేటర్లు అలాగే ఇతర ప్రజాప్రతినిధులు విధిగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులతో సమన్వయం చేయాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, బస్తీ దవాఖానలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు నిరంతరం కొనసాగిస్తుందని హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అల్ఫోర్స్ పాఠశాలలో ఎన్సిసి 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ప్రత్యేక సమావేశం




**జనసైన్యం సిటి**

అల్ఫోర్స్ సీబీఎస్ఈ పాఠశాలలో కరీంనగర్ లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు నిర్వాహకులతో ఎన్సిసి 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ప్రత్యేక సమావేశం.దేశానికి సేవ చేయడం ప్రధాన కర్తవ్యమని మరియు సమాజంలో తగిన గుర్తింపు ఉండడం ద్వారా సాయం చేయగలుగుతామని, పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో దేశభక్తి పట్ల అవగాహన పెంపొందించాలని మరియు వారికి ఉన్నటువంటి విధులను, పలు హక్కులను ఎటువంటి ఇబ్బంది గందరగోళం లేకుండా చక్కగా నిర్వర్తించాలని 9వ తెలంగాణ బెటాలియన్ కల్నల్ జయంత గారు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై చెప్పారు.

నగరంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులతో, ఏఎన్ఓలతో భవిష్యత్తు కార్యచరణ పట్ల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎన్సిసి కార్యకలాపాల పట్ల విస్తృత అవగాహన కల్పించడం చాలా అవసరమైనదని, తద్వారా వారికి అవగాహన వస్తుందని వారు చెప్పారు.. ఎన్సిసి లో చాలా విషయాలు ఉన్నాయని ప్రత్యేకంగా దేశాన్ని సంరక్షించేటువంటి విధానాల గురించి తెలుసుకోవచ్చని వారు అభిప్రాయపడ్డారు. అదే విధంగా సమాజానికి పలు /సేవా కార్యక్రమాలను చేపట్టే విధి విధానాలను సైతం వారు చర్చించారు. 2026-27 వార్షిక సంవత్సరంలో అమలుపరిచేటువంటి పలు కార్యక్రమాల గురించి విస్తృతంగా చర్చించారు. అదే విధంగా చేపట్టబడినటువంటి కార్యక్రమాలకు ఏ కావలసినటువంటి వనరుల గురించి చర్చలు జరిగినయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల A N Oలు పాల్గొన్నారు

